# జ్ఞానము యొక్క ఏడు స్తంభములు

ఈ వాక్యము ముఖ్యముగా సేవకులకు, నాయకులకు మరియు సంఘ పెద్దలకొరకు సిద్ధ పరచబడిన మన్నా!

జ్ఞానముయొక్క ఏడు గుణములు ఆత్మీయ పదము జ్ఞానము యొక్క ఏడు స్తంభములు

దేవుడు కట్టుచున్న సంఘమునకు ఆయన స్తంభములను నిలబెట్టాలి, ఈ స్తంభములను మాదిరి కలిగి గొప్ప ఒత్తిడిని తట్టుకునే పెద్దరికం మరియు నాయకత్వంతో ఆయన నిలుపనై యున్నారు.

దేవుడు ఆయన సంఘమును ఆయన కట్టునని తెలియ జేసినాడు, ఆ సంఘము మహిమకరముగా ఉండునని తెలియజేసెను.

అందువలన దేవుడు అనేక పరిచెర్యలను తన సంఘమును కట్టుటకు ఇచ్చెను అది ఆయన శరీరమే, సంపూర్ణమైన మందిరముమాత్రమే ఆయన మహిమచే నింపబడింది {సొలొమోను మందిరము}.

**సంఘస్తులు తమ నాయకునిలో చూచినవి అనుకరిస్తారు!**

**ఒక సంఘములో వర్షిప్ లీడర్ ఆరాధన అనంతరం లేచి బయటకు వెళ్లిపోవుట చూచిన ఒక చిన్న బిడ్డ తాను పెద్దవాడై ఒక వర్షిప్ లీడర్ గా అతను చిన్న నాటి నుంచి చూచినది అనుకరించెను.**

**యోహాను సంఘములో మూడు గుంపులను గుర్తించెను *1 యోహాను 2 : 12 - 13***

**> చిన్న బిడ్డలు - పాపములు క్షమించబడ్డాయి**
**> యవ్వనస్థులు - వాక్యమందు నిలిచి, జేయంచినవారు.**
**> తండ్రులు - ఆది నుంచి వున్న దేవుని ఎరిగినవారు**

## సంఘ పునరుద్ధరణకు తండ్రులు కావలి?

***1 కొరింథీ 4 : 15***
**క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేలమంది యున్నను తండ్రులు అనేకులు లేరు.**

**సంఘము యొక్క ఆత్మీయ పరిపక్వత కొరకు తండ్రులను చూడవలసి యున్నది.**

> సంఘమును చిన్న బిడ్డల స్థితి నుంచి తండ్రుల స్థాయికి నడిపించవలసిన భారము నాయకులదే, పెద్దలదే!

> సంఘమును క్రీస్తునకు కలిగిన సంపూర్ణతలో సమానమైన సంపూర్ణతకు నడిపించు బాధ్యత తండ్రుల వంటి స్థాయి కలిగిన సంఘ పెద్దలదే!

> సంఘము మహిమచే నింపబడుటకు అది క్రీస్తు స్వరూపముచే నింపబడవలెను.

జ్ఞానము నివాసమును కట్టుకొని దానికి ఏడు స్తంభములు చెక్కు కొనినది. సామెతలు *9:1*

అనగా జ్ఞానము యొక్క  గుణములు దేవుని ఇంటిని కట్టి సంపూర్ణతలోనికి తెస్తాయి.

మన జ్ఞానము యొక్క ఏడు స్తంభములు లోనికి వెళ్ళక ముందు మనము పునాదులను తెలిసికోవాలి.

హెబ్రీయులకు *6 : 1 - 3*

కాబట్టి నిర్జీవక్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు,

*2* దేవునియందలి విశ్వాసమును బాప్తిస్మములను గూర్చిన బోధయు, హస్తనిక్షేపణమును, మృతుల పునరు త్థానమును, నిత్యమైనతీర్పును అను పునాది మరల వేయక, క్రీస్తునుగూర్చిన మూలోపదేశము మాని, సంపూర్ణుల మగుటకు సాగిపోదము.

*3* దేవుడు సెలవిచ్చినయెడల మనమాలాగు చేయుదము.

## సంపూర్ణతలోనికి సాగిపోదము:

ఇల్లు కట్టవలనంటే ముందు పునాదులు సిద్ధపడవలెను, కట్టు వాడు ముందు పునాదులతో సంతృప్తి పొందవలెను. ఒక వేళ దేవుడు సెలవిచ్చినయెడల.

> పునాదుల స్థాయి మందిరము మహిమతో నింపబడదు, యెరుబాబెలు పునాదివేసిన మందిరము 15 సంవత్సరములు కట్టుబడి లేకుండా ఆగి పోయిందని గమనించాలి, సంపూర్తి కాబడిన మందిరము దేవుని మహిమతో నింపబడినది.

> ఒకవేళ పునాదిలో లోపముంటే ఇల్లు కూలిపోతుంది, ఈ ఇల్లు వ్యక్తిగతంగా కానీ లేక సమాజముగా గాని, మన సిద్ధాంతములో తప్పులు ఉంటే ఇల్లు కూలిపోతుంది.

# కవర్ ఫ్యాక్టరీ

ఒక సేవకుడు ఒక కవర్ ఫ్యాక్టరీలో పనిచేసేవాడు, ఆ పని ఎంత కీలకమంటే వెంట్రుక వేటులో ఆలస్యం తయారైన కవర్లన్నిటిని పడేయవలసి వచ్చేది.

మనము మనవంటి వారిని తాయారు చేస్తాము, నాయకత్వంలో లోపముంటే లోనికి వచ్చువారిని అదే లోపాలతో తాయారు చేస్తాము, అందువలన పునాదులు సరిగా ఉండవలెను.

గ్రీసు దేశములో పడిపోయిన పురాతన గోపురాలు భూకంపముల వలన కాదు కానీ, ఒక చిన్న పగులులో మొలచిన గడ్డి వలననే!

ప్రతి కట్టడమునకు ముందు పునాదులను సరిగా వేయవలెను,అపొస్తలుడైన పౌలు గారు ఈ ఏడు పునాదులను క్రమముగా వెయ్యవలెను.

ఈ పునాదులు ఆవరణమునకు సంబంధించిన విషయములైనను, మనము లోతైన విషయములను తెలిసికొనక ముందు ఈ విషయములను జాగ్రత్తగా పునాది వెయ్యవలెను.

## 1 . కాబట్టి నిర్జీవక్రియలను విడిచి, మారుమనస్సు పొందుటయు,

రక్షించబడిన తరువాత లోకమునుండి వేరుచేయబడి, లోకానుసారమైన నిర్జీవక్రియలను వదలుట, {2 కొరింథు 5 :17 }, ఇది ప్రాధమిక చర్య.

## 2 . దేవుని యందు విశ్వాసము:

మనము విశ్వాసము ద్వారా మాత్రమే కృపచే రక్షించబడినాము.

>విశ్వాసము ఒక వరము అలాగే ఒక ఫలము అయివున్నది,

>మనము విశ్వాసము ద్వారా మాత్రమే దేవునికి ఇష్టులుగా జీవించగలము,

>మనము సంఘమును ప్రతి విషయములో క్రీస్తుపై ఆధారపడి జీవించుట నేర్పించాలి, విశ్వాసమును బోధిస్తే అద్భుతాలు జరుగుతాయి.

నేను వెళ్లిన ఒక హోటల్లో ఒక కార్డు ఇవ్వటం జరిగింది, ఈ కార్డుతో నా తలుపు తియ్యవచ్చు, లైట్స్ వెయ్య వచ్చు, సమస్తము ఈ కార్డుతో అనుసంధానము చెయ్య బడినది, ఇది ఒక విశ్వాసపు తాళం వంటిది. విశ్వాసము ఆత్మ ఫలము దీనిని మనము అభివృద్ధి చెంది ఫలించుటకు సహకరించాలి, కేవలము వేచి చూచుట వలన విశ్వాసము అభివృద్ధి చెందదు కానీ, వాక్యమునకు తగిన రీతిగా జీవించుట అభివృద్ధిలోనికి నడిపిస్తుంది.

## 3 - 4 . బాప్తిస్మములు

> నీటిలో ముంచుట పాతజీవితములో మరణించుటకు సాదృశ్యమైయుంది.

> ఆత్మ బాప్తిస్మము ద్వారా పరిశుద్దాత్మలో బాప్తిస్మము పొందుట, అన్య భాషలు మాట్లాడుట.

## 5 . హస్తనిక్షేపణము

మోషే హస్తనిక్షేపణము ద్వారా యెహోషువ జ్ఞానము పొందుకొనెను

ద్వితియోపదేశకాండము *34:9* మోషే తన చేతులను నూను కుమారు డైన యెహోషువమీద ఉంచి యుండెను గనుక అతడు జ్ఞానాత్మపూర్ణుడాయెను; కాబట్టి ఇశ్రాయేలీయులు అతనిమాట విని యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు చేసిరి.

హస్తనిక్షేపణము ద్వారా స్వస్థతలు, సేవకు సిద్ధ పాటు, పరిశుద్దాత్మ బాప్తీస్మం, ఆత్మ వరములు.

కానీ మనము ఎవరిపై చేతులుంచు చున్నామో, ఎవరు మనపై హస్తనిక్షేపణము చేయుచున్నారు చూచుకోవలెను.

# 6 . పునరుద్ధానము

ప్రతి క్రైస్తవుడు అమర్థ్యతను ధరించవలసి వున్నాడు, ఒక నూతన శరీరమును పొందవలసి వున్నాడు, కానీ అందరి పునరుద్ధానము ఒకేలాగా, ఒకే సమయమందు ఉండదని గమనించాలి.

మనము ఎలా ఈజీవితం ముగిస్తామో దానిని బట్టి మనము ఆయనతో పరిపాలిస్తాము, అందరూ కిరీటములను కలిగి వుండరు, అందరూ ఒకే పునరుద్ధానము పొందరు.

*1Co 15:41* సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమవేరు, నక్షత్రముల మహిమ వేరు. మహిమనుబట్టి యొక నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకును భేదముకలదు గదా

*1Co 15:42* మృతుల పునరుత్థానమును ఆలాగే. శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును;

మొదటి పునరుద్ధానము మరియు రెండవ పునరుద్ధానము.

*Rev 20:4* అంతట సింహాసనములను చూచితిని; వాటిమీద ఆసీనులై యుండువారికి విమర్శచేయుటకు అధికారము ఇయ్యబడెను. మరియు క్రూరమృగమునకైనను దాని ప్రతిమకైనను నమస్కారముచేయక తమ నొసళ్లయందు కాని చేతుల యందు కానీ దాని ముద్ర వేయించుకొనని వారిని యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము

నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడిన వారి ఆత్మలను చూచితిని వారు బ్రతికిన వారై వెయ్యి సంవత్సరములు రాజ్యము చేసిరి.

*Rev 20:5* ఆ వెయ్యి సంవత్సరములు గడచువరకు కడమ మృతులు బ్రదుకలేదు; ఇదియే మొదటి పునరుత్థానము.

*Rev 20:6* ఈ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును పరిశుద్ధులునై యుందురు. ఇట్టివారిమీద రెండవ మరణమునకు అధికారములేదు; వీరు దేవునికిని క్రీస్తుకును యాజకులై క్రీస్తుతోకూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

# 7 . నిత్యమైన తీర్పు

మనము నమ్మే సింద్ధాంతమును గూర్చి మనము జాగ్రత్త వహించాలి.

మనం చేసిన మంచి చెడులు లెక్క అప్పచెప్పాలి, ప్రతి వ్యర్థమైన మాటకు లెక్క చెప్పాలి,

మత్తయి సువార్త *12 : 36* నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటనుగూర్చియు విమర్శదినమున లెక్క చెప్పవలసియుండును.

మనం ఈలోకంలో సరిచెయ్యని ప్రతి వక్రమార్గమునకు లెక్క చెప్పవలెను.

అందువలన మనము నష్టపరిహారం,పర్యవసానములు మరియు మారుమనస్సు పాపక్షమాపణలను గూర్చిన వాక్యములను బోధించాలి

కొన్ని సంఘములలో తీర్పులేదు అనే అపోహ వున్నది, ఒక దైవ సేవకుడు నరకము మరియు తీర్పు ఐదు నెలలు మాత్రమే ఆతరువాత మాములుగా జీవించవచ్చు అని అబద్ధమును బోధించుట జరిగింది.

ఇటువంటి సిద్ధాంతములు అబద్ధములు మరియు కట్టుటకు ఉపయోగపడని పునాదులై వున్నాయి.

మనము పునాదిని అర్థము చేసుకున్నాము, ఇటువంటి పునాదిపై సంఘమును కట్టుటకు స్తంభములు అవసరము, ఈ స్తంభములే పరిపక్వత చెందిన సంఘనాయకులు మరియు పెద్దలు.

ఆదిమ సంఘములో మనము గమనిస్తే పౌలు గారు యాకోబు, పేతురు, యోహానును స్తంభములుగా వర్ణించుట జరిగింది.

*(Gal 2:9)* స్తంభములుగా ఎంచబడిన యాకోబు కేఫా యోహాను అను వారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, మేము అన్యజనులకును తాము సున్నతి పొందినవారికిని అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి, తమతో పాలివారమనుటకు సూచనగా నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి.

జ్ఞానము సంఘ పెద్దల ద్వారా ఇతరులకు తెలియబడాలి, ఉజ్జీవమునకు ముందు ఒక గొప్ప పరిపక్వత కలిగిన తండ్రులను తల్లులను సంఘములో చూడవలసి యున్నది.

మనము స్తంభములలో ఉండవలసిన సద్గుణాలను తెలిసికోవాలి,

యాకోబు *3 :17*

అయితే పైనుండివచ్చు జ్ఞానము మొట్టమొదట పవిత్రమైనది, తరువాత సమాధానకరమైనది, మృదువైనది, సులభముగా లోబడునది, కనికరము తోను మంచి ఫలములతోను నిండుకొనినది, పక్షపాతమైనను వేషధారణయైనను లేనిదియునై యున్నది.

*1* . పవిత్రమైనది

*2* . సమాధానకరమైనది

*3* . మృదువైనది

*4* . సులభముగా లోబడునది

*5* . కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది

*6* . పక్షపాతములేనిధి

*7* . వేషధారణలేనిధి

ఇటువంటి సద్గుణములు కలిగిన పెద్దలు స్తంభములను సంఘములోనికి వచ్చిన వారు వెతుకుదురు.

## 1 . పవిత్రమైనది

ఇది ఒక వ్యక్తి యొక్క నైతిక విలువలకు సంబంధించినది, నాయకుల్లో ఇటువంటి నైతిక విలువలు కలిగి ఉండాలి.

దావీదు నైతిక విలువలు కోల్పోగా తన ఇల్లు కూలినది.

యాజకుల మానములు కప్పుటకు నారాలాగులను కుట్టవలెను అనగా నైతిక విలువలకు సాదృశ్యమై వున్నది.

*Exo 28:42* మరియు వారి మానమును కప్పుకొనుటకు నీవు వారికి నారలాగులను కుట్టవలెను.

దావీదు పడిపోయిన తరువాత ఇటువంటి ప్రార్ధనను చేస్తున్నాడు

*(Psa 51:10)* దేవా, నాయందు శుద్ధహృదయము కలుగజేయుము నా అంతరంగములో స్థిరమైన మనస్సును నూతన ముగా పుట్టించుము.

## 2 . సమాధానకరమైనది

*(Mat 5:9)* సమాధానపరచువారు ధన్యులు? వారు దేవుని కుమారులనబడుదురు.

సంఘనాయకులు సమాధానమును వెదకు వారిగా ఉండాలి, సంఘములో సమాధాన పరచుటకు కొన్నిసార్లు నిందలు భరించవలసివస్తుంది, రెండు గుంపులను సమాధానపారచుటకు కొన్నిసార్లు నాయకులు రొట్టెగా మారిపోవాలి.

కొన్నిసార్లు గొప్ప శాంతి కలిగినవారు గొప్ప శ్రమలను చూసినవారు.
>ఒలీవ పండు కథ

## *3* . మృదువైనది

*(1Th 2:7)* అయితే స్తన్యమిచ్చు తల్లి తన సొంత బిడ్డలను గారవించునట్లుగా, మేము మీ మధ్యను సాధువులమై యుంటిమి.
*(1Th 2:8)* మీరు మాకు బహు ప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషా పేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రము గాక మా ప్రాణములనుకూడ మీకిచ్చుటకు సిద్ధపడియుంటిమి.

సాధువులమై ఉంటిమి అనగా మృదుత్వము కలిగి ఉంటిమి.

సాధారణముగా సంఘములోనికి వచ్చిన కొత్తవారు పాపమనే రోగమును కలిగి వుంటారు, అటువంటి వారికి మృదువైన మాటలతో ఆదరించి సత్యములోనికి నడుపు నాయకులు కావలి.

>మంచి సమరియుని విషయములో మొదట నూనె తరువాత ద్రాక్ష రసము వాడుట చూస్తాము.
>మొదట రొట్టె తరువాత కాళ్ళు కడుగుట యేసయ్య పద్ధతి.

## 4 . సులభముగా లోబడునది

మనము ఇతరుల మాటను విను స్వభావం కలిగి ఉండాలి, తగ్గింపుకలిగిన జీవితం కలిగివుండాలి, తక్కువ స్థాయి వారు సరిచేసినపుడు లోబడే స్వభావం ఉండాలి,

అపొల్లో అను విద్వాన్సుడు మరియు లేఖనముల యందు ప్రావీణ్యుడు అయినా గుడారములు తయారుచేయు వారిచే సరి చేయబడుటకు సిద్ధపడెను.

*(Act 18:24)* అలెక్సంద్రియవాడైన అపొల్లో అను ఒక యూదుడు ఎఫెసునకు వచ్చెను. అతడు విద్వాంసుడును లేఖనముల యందు ప్రవీణుడునై యుండెను.

*(Act 18:25)* అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది తన ఆత్మయందు తీవ్రపడి, యోహాను బాప్తిస్మముమాత్రమే తెలిసికొనిన వాడైనను, యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి,బోధించుచు సమాజమందిరములో ధైర్యముగా బోధింపనారంభించెను.

*(Act 18:26)* ప్రిస్కిల్ల అకులయు విని, అతని చేర్చుకొని దేవునిమార్గము మరి పూర్తిగా అతనికి విశద పరచిరి.

ఇది నిజమైన తగ్గింపుగా మనము చూడవచ్చును.

*(Col 3:12)* కాగా, దేవునిచేత ఏర్పరచబడినవారును పరిశుద్ధులును ప్రియులునైనవారికి తగినట్లు, మీరు జాలిగల మనస్సును, దయాళుత్వమును, వినయమును, సాత్వికమును, దీర్ఘశాంత మును ధరించుకొనుడి.

**5 . కనికరముతోను మంచి ఫలములతోను నిండుకొనినది**

**ఇది ఒక స్తంభము, మంచి ఫలములు కనికరమును కనపరుస్తాయి.**

***యాకోబు 2:15 సహోదరు డైనను సహోదరియైనను దిగంబరులై ఆ నాటికి భోజనములేక యున్నప్పుడు.***

***యాకోబు 2:16 మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యకసమాధానముగా వెళ్లుడి, చలి కాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము?***

**>కనికరమణగా వెళ్లుడి చలి కాచుకొనుడి తృప్తి పొందుడని చెప్పుట కాదు.**
**>కనికరమణగా వారి అవసరతలను తీర్చు ప్రయత్నము చేయుట.**
**>జ్ఞానము వివేకము గల స్త్రీతో పోల్చబడినది.**

***Pro 31:20 దీనులకు తన చెయ్యి చాపును దరిద్రులకు తన చేతులు చాపును నిజమైన సంఘము కనికరము కలిగి ఉండాలి.***

**ఇటువంటి గుణములు సంఘము కట్టుటకు కావలెను, ఇవి క్రీస్తును కనపరుస్తున్నాయి.**

## 6 . పక్షపాతములేనిది

జ్ఞనము అందరిని ఒకే విధముగా చూచునది, ఎవరి విషయములోను పక్షపాతము లేనిదీ,

యాకోబు 2:1 నా సహోదరులారా, మహిమాస్వరూపియగు మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన విశ్వాసవిషయములో మోమాటముగలవారై యుండకుడి.

యాకోబు 2:2 ఏలాగనగా బంగారు ఉంగరము పెట్టుకొని ప్రశస్త వస్త్రములు ధరించుకొనిన యొకడు మీ సమాజమందిరములోనికి వచ్చినప్పుడు,మురికి బట్టలు కట్టుకొనిన దరిద్రుడును లోపలికి వచ్చినయెడల

యాకోబు 2:3 మీరు ప్రశస్త వస్త్రములు ధరించుకొనినవానిని చూచి సన్మానించినీవిక్కడ మంచి స్థలమందు కూర్చుండుమని చెప్పి, ఆ దరిద్రునితోనీవక్కడ నిలువుము, లేక ఇక్కడ నా పాదపీఠమునకు దిగువను కూర్చుండుమని చెప్పినయెడల

యాకోబు 2:4 మీ మనస్సులలో భేదములు పెట్టుకొనిమీరు దురాలోచనతో విమర్శచేసినవారగుదురు కారా?

సంఘములో కొన్ని తలాంతులు వున్నవారిని మనం వాడుకుంటాం కానీ, పక్షపాతం చూపకూడదు, ఇటువంటి పనులవలన అభద్రతా భావం సంఘములో వస్తుంది.
డబ్బు వున్నవారిని పట్టించు కోవటం లేనివారితో మాట్లాడక పోవటం.

## *7* . వేషధారణలేనిది

అనగా సంఘపెద్దలు సంఘములో ఎలావుంటారో బయటకూడా అలాగే వుంటారు, వారికీ రెండు జీవితాలు వుండవు, మనము వేషధారి జీవితం చుస్తే

సామెతలు *26:25*

వాడు దయగా మాటలాడినప్పుడు వాని మాట నమ్మ కుము వాని హృదయములో ఏడు హేయవిషయములు కలవు.

యూదా ఇస్కరియోతు ఇలాటివాడై వున్నాడు.

పెద్ద నాయకులకు ఇటువంటి లక్షణాలు వున్నాయి, పేతురు ఈ విషయములో కందింపబడెను.

స్తంభములు గొప్ప బరువు ఒత్తిడిని తట్టుకునే విధంగా తాయారు చెయ్యబడతాయి. దేవుడు కొంచెం కొంచెముగా ఒత్తిడుల ద్వారా బరువుల ద్వారా పెద్దలను తాయారు చేస్తాడు, దావీదు సౌలు ఇంటిలో జ్ఞానము సంపాదించుకొనెను, దావీదు భయంకరమైన పరిస్థులలో జీవించుటను నేర్చుకున్నాడు.

పరలోకములో స్తంభములపై మనుషుల ముఖములు వున్నాయి,

*Rev 3:12* జయించు వానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను; అందులోనుండి వాడు ఇకమీదట ఎన్నటికిని వెలు పలికిపోడు.

మరియు నా దేవుని పేరును, పరలోకములో నా దేవుని యొద్దనుండి దిగి వచ్చుచున్న నూతనమైన యెరూషలేమను నా దేవుని పట్టణపు పేరును, నా క్రొత్త పేరును వాని మీద వ్రాసెదను.

సంపూర్తి అయిన మందిరము మాత్రమే దేవుని మహిమచే నింపబడింది.